క్లుప్తంగా

'నేతన్న నేస్తం' విజయవంతం చేయండి

డక్కిలి: వెంకటగిరిలో ఈనెల 21వ తేదీన జరగనున్న నేతన్ననేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీఎస్ కన్వీనర్ సీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. డక్కిలిలో మంగళవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ సీఎం సభకు వేలాది మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు వచ్చేలా అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. ఎంపీపీ జీ రాజశేఖర్, ఆర్టీసీ రీజినల్ మాజీ చైర్మన్ సీ శంకర్‌రెడ్డి, ఎం నారాయణరెడ్డి, పీ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వీ చెంచయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



చిల్లకూరు: సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన ఐదుగురు ఉపాధ్యాయులను పారిచెర్లవారిపాళెం పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుధాకర్ మాట్లాడుతూ ఐదేళ్లుగా పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని కొనియాడారు. అనంతరం ఐదుగురు టీచర్లకు శాలువలు కప్పి, జ్ఞాపికలు అందజేసి, సన్మానించారు. ఉపాధ్యాయులు శివరామిరెడ్డి, చంద్ర, కుమార్, మాధవయ్య, ప్రజేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుస్సుమన్న బస్సుయాత్ర

చిల్లకూరు: టీడీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర' పేరుతో చిల్లకూరు దర్గా నుంచి శంకర గిరిజనకాలనీ వరకు చేపట్టిన బస్సుయాత్ర తుస్సుమంది. బస్సు వెనుక వస్తుండగా పాదయాత్రతోనైనా జనాలను ఆకట్టుకుంటామనుకుంటే కనీసం వంద మంది కూడా వారి వెనుకనడవక పోవడంతో పరిస్థితి ఏమిటి అని టీడీపీ నాయకులు ఆలోచనలో పడ్డారు. టీడీపీలో సీనియర్ నాయకులు పనబాక లక్ష్మి, పరసా రత్నం, బీదా రవిచంద్ర, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తానంకి నానాజీతో పాటుగా స్థానిక నాయకులు తప్ప జనాలు లేకుండా పాదయాత్ర చేయడంతో టీడీపీ శ్రేణుల్లో గుబులు రేకెత్తుతోంది. చిల్లకూరులోని దర్గాలో పూజలు చేసే సమయంలో ఉన్న నాయకులు చివరి వరకు లేకపోవడంతో పరిస్థితి అగమ్య గోచరంగా మారి టీడీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

అవగాహన అవసరం



నాయుడుపేటటౌన్: పొగాకు ఉత్పత్తుల చట్టం, వాటి వల్ల కలిగే నష్టాలు తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని నాయుడుపేట అర్బన్ సీఐ నరసింహరావు అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోలీసులతో పట్టణంలో పలు కూడళ్ల వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక పోలీసులు బృందాలుగా స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దుకాణాలను సైతం తనిఖీలు చేసి ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని నోటీసులు సైతం అందజేశారు.

అభ్యంతరాలుంటే తెలపండి

గూడూరురూరల్: ఓటర్ల జాబితా ముసాదాను ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు తయారు చేస్తామని, అందులో అభ్యంతరాలుంటే ఆయా పార్టీల నాయకులు తెలియజేయవచ్చని ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. గూడూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫారం-7 ను అనుసరించి ఎవరైనా వ్యక్తి చనిపోతే మాత్రమే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. మార్పులు, చేర్పులు, ఎలాంటి అభ్యంతరాలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గూడూరురూరల్: ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ సత్యవతి తెలిపారు. గూడూరు మండలంలోని చెన్నూరు, చిల్లకూరు గ్రామాల్లో మంగళవారం ఆర్థిక అక్షరాస్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రమేష్ కళా బృందం ఆధ్వర్యంలో వీధి నాటకం ద్వారా సహకార బ్యాంక్ అందించే వివిధ రకాల రుణాలను వివరించారు. సూపర్‌వైజర్లు గురునాథం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా విజిలెన్స్ తనిఖీలు

సైదాపురం: మండలంలోని లింగసముద్రంలో మంగళవారం జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మైనింగ్ విజిలెన్స్ ఏడీ బాలాజీ నాయక్ క్షేత్రస్థాయిలో అక్రమ తవ్వకాలపై దాడులు చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా ప్రొక్లయిన్‌తో జరుపుతున్న తవ్వకాలను అడ్డుకున్నారు. అక్రమంగా మైనింగ్ తవ్వుతున్నవారికి రూ.లక్ష జరిమానా విధించినట్లు మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. అలాగే అక్రమంగా ఖనిజాన్ని రవాణా చేస్తున్న మరో మూడు టిప్పర్లను సీజ్ చేసి, రూ.30 వేలు అపరాధం విధించినట్లు తెలిపారు.

మెరుగైన బోధన..క్రమశిక్షణ..విలువలతో కూడిన ఒత్తిడి లేని విద్యావిధానం. ఉత్తమ, నాణ్యమైన చదువులు..అత్యుత్తమ ఫలితాలు.. చక్కటి సౌకర్యాలు.. ఉచిత భోజనంతోపాటు అభ్యసన సామగ్రి అందజేత.. చిన్నారుల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత.. అదే అమ్మఒడి లాంటి సర్కారు బడి. పెట్టుబడి వద్దు.. ప్రభుత్వ పాఠశాలే ముద్దు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పుతున్నారు. దీనిపై ప్రత్యేక కథనం.

ఎంఎఫ్‌కాలనీ స్కూలులో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలు



చక్కటి వసతులు.. పెరిగాయి ప్రవేశాలు

- విద్యావ్యవస్థలో సమూల మార్పులు
- నాడు–నేడు పనులతో మారిన పాఠశాలల రూపురేఖలు
- విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు
- ఈ విద్యా సంవత్సరంలో 200కు పైగా కొత్త అడ్మిషన్లు



సైదాపురం ఎంఎఫ్‌కాలనీలోని ఆహ్లాదం కలిగిస్తున్న ప్రభుత్వ పాఠశాల

సైదాపురం: విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు చేసి, నూతన విధానం అమలు చేశారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు చేకూరాయి. ఫలితంగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత నాలుగేళ్లుగా సర్కారు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన చర్యలే ఈ మార్పునకు కారణంగా తెలుస్తోంది.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా..

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారు. నాడు–నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. అన్ని వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన బోధన అందిస్తున్నారు. పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం జగనన్న విద్యాకానుక పేరుతో పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బూట్లు, మధ్యాహ్న భోజనం తదితరాలు ఉచితంగా అందించడమే కాకుండా అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తున్నారు.

పెరిగిన హాజరు శాతం..

విద్యార్థులకు వసతులు కల్పనతో గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు బడుల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. మండలంలో 72 పాఠశాలలు ఉండగా వాటిలో 110 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు. గతేడాది మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 3,944 మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా, 2023–24 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 4,144 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. అంటే 200 మంది కొత్తగా సర్కారు బడుల్లో చేరారు.

మా ఊరి బడే బాగుంది



మా పాప మమత ఐదో తరగతి చదువుతోంది. మా పాపను బాగా చదివించుకుందామని గతంలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో చేర్పించాను. డబ్బులు పోయినాయి తప్ప చదువు రాలేదు. మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నాడు–నేడు పనులతో బడి రూపురేఖలు మారిపోయాయి. పాఠశాలల్లో పిల్లలకు చదువుతో పాటు అన్ని సౌకర్యాలు ఉండడంతో ఈ ఏడాది ఐదో తరగతిలో ఇక్కడే చేర్పించాను.

– బి భాగ్యమ్మ పోతేగుంట

విద్యార్థులకు ఎంతో మేలు



నేను 15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలు ఇంత స్థాయిలో సౌకర్యాలు కల్పించడం ఎన్నడూ చూడలేదు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించేందుకు అనాసక్తి చూపే తల్లిదండ్రులు నేడు చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. మారుతున్న బోధనకు అనుగుణంగా పాఠ్యాంశాల బోధనకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ టీవీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

– తుమ్మా రవి, ఉపాధ్యాయుడు, దాదిశెట్టిపల్లె

అనూహ్యంగా పెరిగిన అడ్మిషన్లు



గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు అనూహ్యంగా పెరిగాయి. ప్రభుత్వం నాడు–నేడు పనులతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. ప్రభుత్వం అందిస్తున్న విదాకానుక కిట్లను పాఠశాలలో చేరిన రోజునే ఇస్తున్నాం. పాఠశాలలో మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందిస్తుండడంతో విద్యార్థులు పాఠశాలల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు.

– దయాకర్, ఎంఈఓ, సైదాపురం

పేదల జీవితాల్లో మార్పే లక్ష్యం



నాయుడుపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



గూడూరురూరల్: ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

నాయుడుపేట: పేదవారి జీవితాల్లో ఉన్నతమైన మార్పే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని తీసుకునివచ్చారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండలం పూడేరులో మంగళవారం జరిగిన సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు అందుతున్న సుపరిపాలన చూసి ఓర్వలేని పిచ్చితుగ్లక్ పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై విషం కక్కుతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణవేణి, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్, ఏఓ గణేష్, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రమణ్యంరెడ్డి, కే రాజారెడ్డి, కే మాధవరెడ్డి తదితరులు పల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం

గూడూరురూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంతో పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. పట్టణ, రూరల్ ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కే మీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, ఏ మురళి, అల్తాఫ్, నరసయ్య, మునికిషోర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సురక్షతో సత్వర సేవలు

దక్కిలి: ప్రజలకు సత్వర సేవలు అందాలంటే జగనన్న సురక్షతోనే సాధ్యమవుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి తెలిపారు. మండలంలోని నాగవోలు, పలుగోడు గ్రామాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ జీ రాజశేఖర్, నాగవోలు సర్పంచ్ కే సుజాత, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

వెంకటగిరి: జగనన్న సురక్ష ద్వారా సమస్యలు సత్వరం పరిష్కారమవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. 17వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ పూజారిలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ డీ శారద, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు డీ రాధమ్మ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం

పెళ్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చెంబేడులో స్థానిక సర్పంచ్ పీ ధర్మయ్య అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, వైస్ ఎంపీపీ రాఘవరెడ్డి, తహసీల్దార్ రామయ్య, ఎంపీడీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి మేలు

రాపూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి మేలు చేకూరుతుందని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బీ పట్టాభిరామిరెడ్డి అన్నారు. మద్దెలమడుగులో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డీ లక్ష్మీనారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, సర్పంచ్ జయమ్మ, నేతలు మునేంద్ర, శశిరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు లబ్ధి....

ఓజిలి: జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని గ్రద్దగుంటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు రమణమ్మ, శేషమ్మ, ఖాదర్‌బాషా, ప్రభాకర్‌రాజు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సొసైటీ డైరెక్టర్ పరంగి ప్రసాద్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, ఎం ప్రసాద్, బీ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పరిపాలన

కలువాయి: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల వద్దకే పరిపాలన చేరుతుందని జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. కలువాయిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ జి.స్వర్ణ, ఎంపీడీఓ నారాయణ, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ డి.పెంచలమ్మ, ఎంఈఓలు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయమే లక్ష్యం

సైదాపురం: అర్హులందరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని పోతేగుంట, రామసాగరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు పోలయ్య, నేతలు శివారెడ్డి పాల్గొన్నారు.



వెంకటగిరి: జగనన్న సురక్షలో మాట్లాడుతున్న నేత



పెళ్లకూరు: సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు



దక్కిలి: సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ,ఎంపీపీ

రామాపురం, మాంబట్టులో..

తడ: మండలంలోని రామాపురం, మాంబట్టు సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఆమోస్ బాబు, తహసీల్దార్ జయజయరావు, ఎంపీపీ కే రఘురెడ్డి, సర్పంచ్‌లు సీహెచ్ మునిరత్నంరెడ్డి, రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి, సుధాకర్, నాయకులు నందారెడ్డి, పురుషోత్తం, నరేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

కల్లూరులో..

దొరవారిసత్రం: కల్లూరు సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రేవతి పాల్గొన్నారు.

పూడిరాయి దొరువులో..

వాకాడు: మండలంలోని పూడిరాయి దొరువులో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరత్నం, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కే దామోదర్‌రెడ్డి, దువ్వూరు అజిత్‌రెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్, మాజీ ఎంపీపీ మధురెడ్డి పాల్గొన్నారు.

సోనియాగాంధీనగర్‌లో

సూళ్లూరుపేట: మున్సిపాలిటీ మూడో వార్డులోని సోనియాగాంధీనగర్‌లో జరిగిన జగనన్న సురక్షలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోలూరు పద్మ మిల్టన్, కమిషనర్ ఎన్ నరేంద్రకుమార్, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు ఎం రామకృష్ణారెడ్డి, పీ విజయలక్ష్మి, బీ శరత్‌చంద్రగౌడ్, యూ రమ్య, బీ మహేశ్వర్, పీ మునిప్రసాద్, కోఆప్షన్ సభ్యుల కే బాబూరావు, షేక్ షాహీనా, జేఏసీ కన్వీనర్ అయితా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం



జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

వాకాడు: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి మా జీవితాల్లో వెలుగులు నింపారని ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వాకాడు ఆర్టీసీ డిపో ఆవరణలో ఉద్యోగులు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ నాయకుడూ చేయలేని పనిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ కార్మికులకు కష్టం ఎక్కువ, ఫలితం తక్కువ కారణంగా చిన్నచూపు చూసేవారని, ఇప్పుడు జగనన్న పుణ్యమా అని అందరి ఉద్యోగుల్లా సమానం వేతన వసతులతో జీవించే స్వేచ్ఛ కల్పించారన్నారు. అందులో ప్రధానంగా పీఎఫ్, ఎక్కువ మొత్తంలో పెన్షన్ అందజేసే విధానాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. తాము జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదాలత్‌లో 8 సమస్యలు పరిష్కారం

సూళ్లూరుపేట: పట్టణంలోని శేషసాయి కల్యాణమండపంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ అదాలత్‌లో అధికారులు 8 సమస్యలను పరిష్కరించారు. ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో 12 సమస్యలపై బాధితులు అర్జీలు సమర్పించారు. ఇందులో ముఖ్యంగా పరసారత్నం కాలనీలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను త్రీ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని కోరగా 15 రోజులోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చాయని వచ్చిన 11 సమస్యల్లో ఏడు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన నాలుగు అర్జీలకు మరో వారం రోజుల్లో పరిష్కారం చూపిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కే రామమోహన్‌రావు, ఎల్‌ఎల్ ఆంజనీకుమార్, జీ ఈశ్వరమ్మ, నాయుడుపేట ఈఈ కే ప్రసన్నకుమార్, ఏఈ బాబురెడ్డి పాల్గొన్నారు.

స్నేహితురాలిలా..!



ఫీవర్ సర్వే చేస్తున్న వలంటీర్ గుణశేఖరమ్మ

సూళ్లూరుపేటరూరల్: కరోనా మహమ్మారి విజృంభణతో గ్రామాల్లో కూడా ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది. దీంతో పట్టపగలే జనవాసాల మధ్య నిశబ్ద వాతావరణం నెలకొంది. ఇంట్లో నుంచి ఎవరు బయటకు రాలేని పరిస్థితి. అలాంటి సమయంలో కూడా సూళ్లూరుపేట మండలం గోపాల్‌రెడ్డిపాళేనికి చెందిన వలంటీర్ కె.గుణశేఖరమ్మ ధైర్యంగా ముందుకొచ్చి ఇంటింటికీ ఏఎన్‌ఎంను తీసుకుని వెళ్లి, ఫీవర్ సర్వే చేసింది. ఆమె క్లస్టర్ పరిధిలోని 50 ఇళ్లకు వెళ్లి, వారికి కావాల్సి ఇతర వ్యాధులకు సంబంధిత మందులు, వారి వంటకు కూరగాయలు సరఫరా చేసింది. బ్లీచింగ్ చల్లించడం, హైపోక్లోరైడ్ పిచికారి తదితర సేవలు అందించింది. దీంతోపాటు పింఛన్లు ఇతర ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి అందజేసింది.

మా బాగోగులు చూసింది



కరోనా వ్యాధి పేరు వింటేనే భయమేసే రోజులవి. ఆ సమయంలో నిత్యావసర సరుకులతోపాటు అన్నింటికీ ఇబ్బందులు పడేవారం. అలాంటి పరిస్థితిలో మా వలంటీర్ గుణశేఖరమ్మ ప్రాణాలకు తెగించి, మా ఇంటికే అన్ని సేవలను అందించింది. మాలాంటి వారితో దురుసుగా వ్యవహరించలేదు. ఇంటింటికీ వెళ్లి ఎవరికైనా జ్వరం వచ్చిందా? మీ ఆరోగ్య పరిస్థితి ఏమిటి అని ఆరా తీసి, అవసరమైన వారికి మందులు అందజేసింది. మా బాగోగులన్నీ ఆమె చూసింది. ఆ సేవలు మరువలేం.

– పి. చంద్రమ్మ, గోపాల్‌రెడ్డిపాళెం

భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే



మాట్లాడుతున్న జేసీ బాలాజీ

ఓజిలి: భూ సమస్యల పరిష్కారానికే రీసర్వే చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. రీసర్వేలో రైతులు తమ భూముల వద్ద ఉన్న సమస్యలను అధికారులు సమక్షంలో పరిష్కరించుకుంటున్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో తప్పకుండా గ్రామసభలు నిర్వహించి, రైతులు సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఆటోమ్యుటేషన్లు, సాదాబైనామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. రీసర్వేలో నిర్లక్ష్యం వహించే వీఆర్వోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీసర్వేను మండలంలో మరింతగా వేగవంతం చేసి త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరామసుబ్బయ్య, డీటీ సాయిప్రియాంక, సర్వే డీటీ మధుసూదన్‌రాజు, మండల సర్వేయర్ గోపిరెడ్డి పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి

వాకాడు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వాకాడు రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, రైతు సమస్యలను తెలుసుకుని తగిన రీతిలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు, ఆర్‌ఐ సెల్వరాజ్ పాల్గొన్నారు.

భూ సర్వే పరిశీలన

కోట: మండలంలోని పలు గ్రామాల్లో రెండో విడత భూసర్వేను మంగళవారం జేసీ బాలాజీ పరిశీలించారు. తిన్నెలపూడి, కర్లపూడి, ఉత్తమనెల్లూరు గ్రామాల్లో భూసర్వే చేపడుతున్నారు. సర్వేను పరిశీలించిన జేసీ అధికారులకు సూచనలు చేశారు. సర్వేలో ఎక్కడా లోపాలు లేకుండా చూడాలన్నారు. నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేయాలన్నారు.జేసీ వెంట తహసీల్దార్ పద్మావతి ఉన్నారు.

సీఎం సభను జయప్రదం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మధురెడ్డి

రాపూరు: వెంకటగిరిలో ఈనెల 21వ తేదీన జరగనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు పీ మధుసూధన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి సుమారు 100 బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఏఏ ప్రాంతాలకు ఎన్ని బస్సులు అవసరమో తెలపాలని కోరారు. బస్సులో వచ్చేవారికి భోజన వసతి తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డీ లక్ష్మీనారాయణరెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు వెంకటగిరి రూరల్ మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి మొదటిసారి వెంకటగిరికి వస్తున్నారని, ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

అధిక సంఖ్యలో తరలిరావాలి

చిల్లకూరు: సీఎం సభకు అధికసంఖ్యలో తరలి వెళ్లి జయప్రదం చేద్దామని ఎంపీడీఓ నిర్మలాదేవి పిలుపునిచ్చారు. మండలంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మంగళవారం మండలంలోని సంఘ బంధం సభ్యులు, వీఓఏలు, క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన వెంకటగిరిలో జరిగే సీఎం సభకు అందరూ హాజరు కావాలన్నారు. ఏపీఎం గున్నయ్య, ఏపీఓ గిరిబాబు, సీఎం ప్రొగ్రామ్ ప్రత్యేకాధికారి మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.